JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి I గురువారం 14-05-2026
Medchal - Malkajgiri I Thursday 14-05-2026
Follow: jayabherinews
సంపుటి : 02 I సంచిక : 347
పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 347 I Pages : 8 I ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




# మెగా గ్రోత్ కారిడార్ పై సమీక్ష

జయభేరి, హైదరాబాద్ :

రాష్ట్రంలో మెగా గ్రోత్ కారిడార్ అభివృద్ధి, వాటి ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంసీఆర్ హెచ్ఆర్డీలో మున్సిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణలోని ప్రతిపాదిత మెగా గ్రోత్ కారిడార్ల అభివృద్ధి ప్రణాళికలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్లను కలుపుతూ గ్రోత్ కారిడార్ ఏర్పాటు ప్రణాళికలు రూపొందించాలి. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ కలిపి గ్రోత్ కారిడార్ ఏర్పాటు చేయాలి. నల్గొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్‌ను, ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టులను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు కావాలి. కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అలంపూర్ జోగులాంబ ఆలయ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి. సింగరేణి పరిధిలో ఉన్న అన్ని మున్సిపాలిటీలను ఒక యూనిట్‌గా అభివృద్ధి చేయాలి. ...మిగతాది 2 లో

"ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్ ల పరిధిలో ఔటర్ రింగ్ రోడ్లు ఏర్పాటుచేయాలని, దీనికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించాను. ఆయా ప్రాంతాల్లో రాబోయే ఎయిర్ పోర్టు లను దృష్టి లో ఉంచుకొని ఈ ఔటర్ రోడ్ల నిర్మాణం ఉండాలని సూచించాను. రాష్ట్ర రవాణా వ్యవస్థలో ఈవీ వాహనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించాను. ఖర్చు తగ్గించుకోవడం, ఇంధన పొదుపు, కాలుష్య నివారణ కోసం దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించాను. ట్రాఫిక్ నియంత్రణ విషయంలో ఏఐ వినియోగం పై సాంకేతిక నిపుణుల సలహాలు తీసుకోవాలి కోరాను. సింగరేణి పరిధి లో ఉన్న అన్ని మున్సిపాలిటీ లను ఒక యూనిట్ గా చేయాలని, సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులను స్థానికం గానే ఖర్చు చేయాలి సూచించాను. నల్గొండ, యాదగిరి గుట్ట మధ్య టెంపుల్ కారిడార్ ఏర్పాటు ప్రణాళిక చేయాలని ఆదేశించాను. ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్ట్ లను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించాను.

-- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# రైతులకు గుడ్ న్యూస్



- పంటల మద్దతు ధరను పెంచుతూ కేంద్రం నిర్ణయం

జయభేరి, న్యూఢిల్లీ, మే 13 :

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి భారీ ఊరటనిచ్చింది. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతుల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా, ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరను ప్రభుత్వం పెంచింది. పెట్టుబడి ఖర్చుపై 50 శాతం అదనంగా కలిపి కొత్త ధరలను ఖరారు చేశారు. వరి క్వింటాల్‌కు రూ. 2,441 గా నిర్ణయించారు. గ్రేడ్‌ఏ వరి క్వింటాల్‌కు రూ. 2,461 గా మద్దతు ధరను ఖరారు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ మద్దతు ధర కోసం కేంద్రం ఏకంగా రూ. 2.6 లక్షల కోట్లను కేటాయించడం విశేషం.వ్యవసాయంతో పాటు రవాణా, ఇంధన రంగాలకు కూడా కేంద్ర కేబినెట్ పెద్దపీట వేసింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అప్‌గ్రేడ్ చేసేందుకు ఆమోదం తెలిపారు. ఇంధన భద్రత కోసం ఈ పథకానికి రూ. 37,500 కోట్లు కేటాయించారు. సర్కేజీ ధోలేరా మధ్య సెమీ హై స్పీడ్ డబుల్ రైల్వే లైన్ నిర్మాణం కోసం రూ. 20,065 కోట్లు మంజూరు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ...మిగతాది 2 లో

# గండం గట్టెక్కింది

- బలపరీక్షలో నెగ్గిన విజయ్

జయభేరి, చెన్నై, మే 14 :



తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం బలపరీక్షలో నెగ్గింది. విజయ్ టీవీకే పార్టీకి అన్నాడీఎంకే పార్టీ తిరుగుబాటు ఎమ్మెల్యేల మద్దతు లభించడంతో ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. టీవీకే ఎమ్మెల్యేలు 106 మంది, 5 పార్టీల మద్దతుతో పాటు అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేల ఓట్లు సాధించి ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తన మెజార్టీని నిరూపించుకున్నారు. టీవీకే ప్రభుత్వానికి మద్దతుగా 144 మంది ఎమ్మెల్యేలు (అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలు కలిసి), వ్యతిరేకంగా 22 మంది ఎమ్మెల్యేలు ఓటు వేశారు. ప్రతిపక్ష డీఎంకే పార్టీ వారి మద్దతుదారులు ఈ ఓటింగ్ సమయంలో సభ నుంచి వాకౌట్ చేశారు.ఇతర అసెంబ్లీలలో జరిగే సాధారణ ఓటింగ్‌లా కాకుండా స్పీకర్ ఒక్కో ఎమ్మెల్యే పేరు పిలుస్తూ వారి సమ్మతిని నమోదు చేసుకున్నారు. విజయ్ టీవీకే ప్రభుత్వానికి కాంగ్రెస్, వీసీకే, వామపక్షలు, ఐయూఎంఎల్ పార్టీలు మద్దతిచ్చాయి. వీరితో పాటు అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలు కూడా విజయ్ ప్రభుత్వానికి అనుకూలంగా ఓటేశారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే 108 స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీకి 107 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ...మిగతాది 2 లో


# లక్షల ఉద్యోగాలు యువతకు ఇవ్వాలనేది నా ఆలోచన

- చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు విస్తరించి 30 వేల కోట్ల ఆస్తిగా మారింది
- అమరావతి రాజధానిలో ఇదో వినూత్న ప్రయోగం విద్య, వైద్యంలో తిరుగు స్థాయిలో ఉండేలా 23 ఎకరాల్లో కాలేజీ, 2 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు.. సీఎం చంద్రబాబు




జయభేరి, అమరావతి :

నిడమర్రులో బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం శంకుస్థాపన చేసారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు విస్తరించి 30 వేల కోట్ల ఆస్తిగా మారింది. ఎంట్రప్రెన్యూర్ గా మారితేనే దేశానికి, రాష్ట్రానికి సంపద సృష్టికి అవకాశం ఉంటుంది. అమరావతి అభివృద్ధి కావాలంటే చాలా మంది పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని అన్నారు. హైదరాబాద్ లో గతంలో చాలా తక్కువ ఆస్పత్రులు హోటళ్లు మాత్రమే ఉండేవి, కన్వెన్షన్ సెంటర్లు కూడా ఉండేవి కావు. ఇప్పుడు దేశానికే మెడికల్ హబ్ గా హైదరాబాద్ తయారైంది. దీనికి కిమ్స్ లాంటి సంస్థలే కారణం. అమరావతి రాజధానిలో ఇదో వినూత్న ప్రయోగం విద్య, వైద్యంలో తిరుగు స్థాయిలో ఉండేలా 23 ఎకరాల్లో కాలేజీ, 2 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటవుతోంది. మెడికల్ కాలేజీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి లక్ష ...మిగతాది 2 లో



# ఆగని నేపాలీల ఆరాచకాలు

- నేపాలీ గ్యాంగ్ ఓ ఇంట్లో దంపతుల కాళ్ళు, చేతులు కట్టేసి మత్తు మందు ఇచ్చి 75 తులాల బంగారం, 20 కిలోల వెండి ఎత్తుకెళ్లింది. మొత్తం 8 మంది నేపాల్ గ్యాంగ్ ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తు

జయభేరి, హైదరాబాద్, మే 13 :

రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు మరువకముందే హైదరాబాద్‌లో మరోచోట నేపాల్ గ్యాంగ్ రెచ్చిపోయింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేపాలీ గ్యాంగ్ ఓ ఇంట్లో దంపతుల కాళ్లు, చేతులు కట్టేసి మత్తు మందు ఇచ్చి 75 తులాల బంగారం, 20 కిలోల వెండి ఎత్తుకెళ్లింది. మొత్తం 8 మంది నేపాల్ గ్యాంగ్ ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. జవహర్‌నగర్ పోలీసులు ఆ ఇంట్లో హార్డ్ డిస్కులు, సీసీ కెమెరా ఫుటేజీని సేకరించారు.మల్కాజిగిరి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌకూరు గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో నివసిస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), ఆయన భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) వద్ద కొంతకాలంగా ఓ నేపాలీ జంట నమ్మకంగా పనిచేస్తోంది. సోమవారం రాత్రి తమ బంధువుల బర్త్ డే వేడుకలు చేసుకుంటామని అడిగితే అందుకు వారు ఒప్పుకున్నారు. కొందరిని ఇంటికి పిలిపించారు. ఆ తరువాత రిటైర్డ్ ప్రొఫెసర్ దంపతులు ఆ సిబ్బందితో బర్త్ డే కేక్ కట్ చేపించారు. తరువాత భోజనం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా దాడి చేసి, వారిని బెదిరించి కాళ్లు, చేతులు కట్టేశారు. తమను ప్రాణాలతో వదిలేయమని దంపతులు వేడుకోవడంతో, ఇంట్లోని నగలు, విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. దోపిడీ అనంతరం నిందితులు దంపతులకు మత్తుమందు కలిపిన పదార్థాలను తినిపించి, గదిలో బంధించి బయట తాళాలు వేసి ...మిగతాది 2 లో

### ప్రధాని మోడీ తెలంగాణకు పొదుపు సూత్రాలు చెప్పి..
# ఆంధ్రాకు పైసలు ఇచ్చిండు

- పాలమూరు-రంగారెడ్డి జాతీయ హోదా పై ఒక్క మాట కూడా మాట్లాడలేదు
- ప్రధాని మోడీ వస్తే బీఆర్ఎస్ కనీసం ఒక్క మాట కూడా ఎందుకు మాట్లడలేదు
- నీళ్ల కోసమే పుట్టిన రాష్ట్రం మనది. కానీ గోదావరి లో పావు, కృష్ణాలో అర శాతం నీళ్లు కూడా వాడుకోలేదు
- బండి సంజయ్ కుమారుడు పారిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేయాలి
- బాధితురాలి ఫోటోలు బయట పెట్టిన వారిని అరెస్ట్ చేయాలి.. కవిత



జయభేరి, హైదరాబాద్ :

బండి సంజయ్ కుమారుడి మీద చాలా గంభీరమైన ఆరోపణలు వచ్చాయి. అలాంటి సందర్భంలో ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్న వేదిక ను బండి సంజయ్ పంచుకోవటం శోచనీయమని తెలంగాణ రక్షణ సేన నేత కవిత అన్నారు. కుటుంబ సభ్యులపై అంత గంభీరమైన ఆరోపణలు వచ్చినప్పుడు బండి సంజయ్ ఆ మీటింగ్ కు వెళ్లాల్సింది కాదు. దాని కారణంగా పెద్ద వాళ్ల పిల్లలు ఏమీ తప్పుచేసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తారనే భావన ప్రజల్లోకి వెళ్లింది. ఏ ఆరోపణలు వచ్చిన సరే ముందుగా నిందితులను దేశం దాటించటం బీజేపీకి అలవాటు. అందుకే బండి సంజయ్ కుమారుడు దేశం దాటి వెళ్లకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేయాలి. అప్పుడు మాత్రమే పారదర్శకంగా విచారణ జరుగుతుందని ప్రజలకు విశ్వాసం వస్తుందని అన్నారు. కొన్ని పార్టీల వాళ్లు ఒక ట్వీట్ వేసి మొత్తం సమస్యను పరిష్కరించినట్లు చేస్తున్నారు. వాళ్లు నేను ఎందుకు స్పందించటం లేదంటూ నానా హంగామా చేస్తున్నారు. కానీ ఒక ఆడపిల్ల అంశం వచ్చినప్పుడు చాలా సంయమనంగా వ్యవహరించాలి. అందులోనూ అమ్మాయి మైనర్ అయినప్పుడు మనం ఇంకా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఈ సమాజం మగ పిల్లవాళ్లను క్షమిస్తుంది. కానీ ఆడపిల్లలను మాత్రం క్షమించదు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అత్యుత్సాహం కారణంగా బాధిత అమ్మాయి ఫోటోలు బయటకు వచ్చాయి. దీని కారణంగా ఆ అమ్మాయి జీవితం నష్టపోయే ప్రమాదం ఉంది. వాటిని పోస్ట్ చేసిన ఖాతాలను గుర్తించి వారిని ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## మెగా గ్రోత్ కారిడార్ పై సమీక్ష

సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులను స్థానికంగానే ఖర్చు చేయాలి. ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు, రింగ్ రోడ్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలతో పాటు ఇతర అంశాలన్నీ గ్రోత్ కారిడార్లలో స్పష్టంగా ఉండాలి. తెలంగాణలో రాబోయే విమానాశ్రయాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి ప్రణాళికలు, పనులు చేపట్టాలి. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటుతో ఆ ప్రాంతం రూపురేఖలు పూర్తిగా మారుతాయి. ఆ విమానాశ్రయానికి కావలసిన నీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతుంది. గ్రోత్ కారిడార్లో వచ్చే 25 ఏళ్లకు సరిపోయేలా ప్రతిదీ డిజైన్ చేయాలని స్పష్టంగా ఉండాలి. నగరాల్లో ఖర్చును తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశ పెట్టాలి. లీజుకు తీసుకునే వాహనాలు కూడా ఈవీ వాహనాలే ఉండాలి. ప్రతి చోట పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా ప్రణాళికలు ఉండాలి. మున్సిపాలిటీలలో SolarEnergy ప్లాంట్లను నిర్మించాలి. ప్రధానంగా నగరాలు, పట్టణాల్లో రేడియేషన్ తగ్గించడానికి మల్టీ యుటిలిటీ టవర్స్ ఏర్పాటు చేయాలి. నగరాలు, పట్టణాల్లో సమస్యలను పరిష్కరించడానికి ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ఏఐ వినియోగం కోసం సాంకేతిక నిపుణుల సలహాలు తీసుకోవాలి. భూగర్భ డ్రైనేజీ, స్మార్ట్ పోల్స్, రోడ్లు, ఎస్టీపీలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఈవీ వంటి అంశాల పైన ప్రతి చోట ఒకే విధమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి.. అని ముఖ్యమంత్రి గారు అధికారులకు సూచించారు.

## గండం గట్టెక్కింది

అయితే అసెంబ్లీలో మెజారిటీని నిరూపించుకోవడానికి 118 మంది ఎమ్మెల్యేల మద్దతు కావాలి. గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఇదివరకే మే 13న బలనిరూపణకు అవకాశం ఇచ్చారు. అందులో భాగంగా విజయ్ కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలతో పాటు విడుదలై సిరుత్తైగల్ కచ్చి, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీల మద్దతు కూటగట్టారు. ఆదివారం నాడు చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో 9 మంది నేతలు మంత్రులుగా ప్రమాణం చేశారు. సోమవారం నాడు అసెంబ్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణం చేశారు. స్పీకర్ ఓటు చాన్స్ లేకపోతే కష్టమయ్యేది.. వాస్తవానికి విజయ్ పార్టీ 108 స్థానాల్లో నెగ్గా సాధారణ మెజారిటీకి 10 స్థానాలు తక్కువయ్యాయి. దాంతో కాంగ్రెస్ సహా ఇతర చిన్నపార్టీల మద్దతుతో 120 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు ఇచ్చిన లేఖలో విజయ్ పేర్కొన్నారు. అయితే విజయ్ పెరంబూర్ స్థానంలో ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా, తిరుచ్చి ఈస్ట్ స్థానానికి ప్రాతినిథ్యం ప్రస్తుతం ఉండదు. దాంతో టీవీకే బలం 107 కాగా, ఒకే ఒక్క ఓటుతో నెగ్గిన టీవీకే ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదని, లోపాలు ఉన్నాయని మాజీ మంత్రి కోర్టును ఆశ్రయించడంతో కేసు విచారణలో ఉండటంతో టీవీకే ఎమ్మెల్యే ఓటు వేయకూడదని కోర్టు తీర్పు ఇచ్చింది. దాంతో టీవీకే బలం 106కి తగ్గగా, మద్దతు పార్టీలతో కలిపితే ప్రభుత్వ బలం 118 అయింది. ఒకవేళ స్పీకర్ ఓటు వేయడానికి అవకాశం లేకపోతే సాధారణ మెజారిటీకి ఒక్క ఓటు తగ్గేది. అన్నాడీఎంకేలో వర్గాల చీలిక విజయ్ కు కలిసొచ్చింది. ఎస్.పి.వేలుమణి, సి.వి.షణ్ముగం నేతృత్వంలోని AIADMK ఎమ్మెల్యేలు టీవీకే ప్రభుత్వానికి మద్దతుగా ఓటు వేశారు. సపోర్ట్ చేసిన ఓట్లు 144 రాగా, వ్యతిరేకంగా 22 మంది ఎమ్మెల్యేలు ఓటు వేశారు. డిఎంకె, దాని మిత్రపక్షాలు ఓటింగ్ సమయంలో సభ నుంచి వాకౌట్ చేశాయి. పీఎంకే నలుగురు ఎమ్మెల్యేలు, బీజేపీ ఎమ్మెల్యే సహా 5 మంది తటస్థంగా ఉన్నారు.

## లక్షల ఉద్యోగాలు యువతకు ఇవ్వాలనేది నా ఆలోచన

మందికి నైపుణ్యం అందించేలా సంస్థ ఏర్పాటు కానుంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వైద్యులతో పాటు నర్సులు, పారామెడికల్ సిబ్బంది టెక్నీషియన్లు చాలా అవసరం ఉంది. డాక్టర్ కూడా ఏఐ నేర్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. 23 నెలల కంటే ముందు రాష్ట్రంలో ఆరాచకం, విధ్వంసం జరిగింది. అలాంటి పాలన నా జీవితంలో చూడలేదు. లక్షల ఉద్యోగాలు యువతకు ఇవ్వాలనేది నా ఆలోచన. నేను పిల్లల భవిష్యత్ చూస్తాను. 2027 ఇదే రోజుకు ఆసుపత్రి, యూనివర్సిటీ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నాను. ఇటీవలే గూగుల్ కు ఫౌండేషన్ వేశాం. 2028 ఆగస్టు కంటే ముందే నిర్మాణం పూర్తి చేసి ఆపరేషన్ ప్రారంభించాలని సూచించాను. ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ కూడా శంకుస్థాపన చేశాం. 2028 డిసెంబర్ కు ఫేజ్ 1 పూర్తి చేయాలని ఆదేశాలిచ్చానని అన్నారు. శంకుస్థాపనలతో పాటు ప్రారంభోత్సవాలు, కార్యకలాపాలు కూడా ప్రారంభం కావాలని కోరుతున్నాను. అనుమతులన్నీ ఆటోపైలట్ మోడ్ లో ఇచ్చే బాధ్యత మాది. నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించే బాధ్యత పారిశ్రామిక వేత్తలది. మెడికల్, హెల్త్ లో చాలా అవకాశాలు ఉన్నాయి. 500 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం అవుతోంది. 250 మెడికల్ సీట్లు, 1000 నాన్ మెడికల్ సీట్లు, మరో 1000 మంది ట్రైనీలు తయారు కావాలి. డెంటల్, ఫిజియో థెరపీ వంటి సుమారు 5000 మందిని నియమించుకునే అవకాశం ఉందని అన్నారు.

## ఆగని నేపాలీల ఆరాచకాలు

పరారయ్యారు. మత్తు ప్రభావం వల్ల మంగళవారం మధ్యాహ్నం వరకు వారు స్పృహలోకి రాలేదుని తెలుస్తోంది. ఆ తరువాత ప్రొఫెసర్ కిటికీలో నుంచి కేకలు వేయడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సుమారు ఎనిమిది మంది ఈ దోపిడీలో పాల్గొన్నట్లు ప్రాథమిక సమాచారం అందగా, మల్కాజిగిరి సీపీ సుమతి ఘటనాస్థలిని సందర్శించి దర్యాప్తును వేగవంతం చేశారు. నేపాలీ ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. హైదరాబాద్‌లో నేపాల్ గ్యాంగ్ లతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పనిచేస్తున్న వారిపై ఇంటి యజమానులు నిఘా ఉంచాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీపీ నగర వాసులకు సూచించారు. పని మనుషుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏమైనా అనుమానం ఉంటే తమకు సమాచారం అందించాలని కోరారు. అనుమానిత వ్యక్తులను ఇళ్లోకి రానివ్వకూడదని, బంగారం, నగదు లాంటివి జాగ్రత్తగా ఉంచుకోవాలని.. వాటి గురించి పనిమనుషులు, సిబ్బందికి అంతగా తెలియకుండా జాగ్రత్తలు సూచించారు. అంతలోనే మల్కాజిగిరి పరిధిలో నేపాలీ గ్యాంగ్ బర్త్ డే వేడుకలు చేసుకుంటామని యజమానులను నమ్మించి మోసం చేశారు.

## పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్

జయభేరి, హైదరాబాద్ :

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బుధవారం పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్ పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. బిఎన్ ఎస్ 74,75 తో పాటు సెక్షన్ 5 (i) రెడ్ విత్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (i)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు.




పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థను ఊపిరి ఆడనివ్వకుండా చేస్తోంది. పెరుగుతున్న నిర్మాణ వ్యయం, ముడిసరుకు కొరత, విదేశీ మారక నిల్వలపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అత్యంత కఠినమైన నిర్ణయాల వైపు అడుగులు వేస్తోంది. మరో వైపు కేంద్రం బంగారం విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. బంగారం, వెండి, ప్లాటినం దిగుమతుల మీద సుంకం రెట్టింపు చేసింది. ఇప్పటి దాకా అది ఐదు శాతం మాత్రమే ఉండేది. ఇప్పుడు ఏకంగా 10 శాతానికి పెరిగిపోయింది. ఇది మంగళవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చింది. ఆభరణాల తయారీకి వాడే వస్తువులు.. ఇతర లోహాలు.. పారిశ్రామిక దిగుమతులకు కూడా ఇది వర్తిస్తుంది. దీంతో దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది.. ఇప్పటికే బంగారం ధర (24 క్యారెట్లు) 1,40,000 మించి ట్రేడ్ అవుతోంది. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఆ ధర మరింత పెరిగే అవకాశం ఉంది. బంగారం దిగుమతులు పెరుగుతుండడం కేంద్ర ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ధరలు పెరుగుతున్నప్పటికీ చాలామంది బంగారం మీద ఇన్వెస్ట్ చేస్తున్నారు. మార్కెట్ నిపుణులు కూడా బంగారం మీద ఇన్వెస్ట్ చేయాలని సూచనల మీద సూచనలు చేస్తున్న నేపథ్యంలో.. చాలామంది ఇతర రంగాలను పక్కనపెట్టి.. కేవలం బంగారం మీద మాత్రమే ఇన్వెస్ట్ చేస్తున్న నేపథ్యంలో.. ఇతర రంగాలలో కొనుగోళ్లు పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో ఆయా రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి అంతగా సాగడం లేదు. అందువల్లే కేంద్రం ఈ నిర్ణయం తీసుకొని ఉంటుందని తెలుస్తోంది. బంగారం కొనుగోళ్లు ఏడాదిపాటు తగ్గిపోతే మన దేశానికి సంబంధించిన విదేశీ మారకద్రవ్య నిల్వలు పెరుగుతాయని కేంద్రం అంచనా వేస్తోంది. కేవలం బంగారం, ఇతర ఖరీదైన లోహాలు మాత్రమే కాదు.. ఆహార పదార్థాల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి.

దేశంలో ఏప్రిల్ నెలకు సంబంధించి రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా నాలుగు నెలల గరిష్టానికి చేరుకుంది. నాలుగు నెలల క్రితం ఇది 3.48 శాతంగా ఉండేది. జనవరిలో 2.74 శాతంగా ఉండేది. దీనికి ప్రధాన కారణం ఆహార ధరల పెరుగుదలే. వరుసగా ఆలు.. ఉల్లి.. టమాటా ధరలు క్రాష్ అయ్యాయి. మిగతా ఉత్పత్తుల ధరలు పెరిగాయి. దీంతో నాలుగు నెలల్లో ఆహార ద్రవ్యోల్బణం గడిచిన నాలుగు నెలల్లో 2.13 శాతం నుంచి 4.2 శాతం వరకు పెరిగింది. జ్యువెలరీ, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్స్ వంటి వాటిపై ఏప్రిల్ లో ద్రవ్యోల్బణం 53.61 శాతానికి చేరుకుంది. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నిర్మాణ పనులను రెండేళ్ల పాటు నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ సిఫార్సు చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. నీతి ఆయోగ్ సిఫార్సుల ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంట్రల్ సెక్రటేరియట్ పునర్నిర్మాణ పనులను కూడా ప్రస్తుతానికి వాయిదా వేయనున్నారు. నిర్మల్ భవన్, ఉద్యోగ్ భవన్ వంటి భవనాల కూల్చివేత, కొత్త నిర్మాణాలను వాయిదా జాబితాలో చేర్చారు. యుద్ధం కారణంగా స్టీల్, సిమెంట్ వంటి ముడిసరుకుల సరఫరాలో అంతరాయం కలగడం, దిగుమతి ఖర్చులు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు కీలక విన్నపం చేశారు.

విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి, స్వదేశీ వనరులపై ఆధారపడాలని కోరారు. ముఖ్యంగా ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు పాఠశాలలకు ఆన్‌లైన్ తరగతులను నిర్వహించాలని సూచించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కోవిడ్ కంటే భయంకరమైన సంక్షోభం ఇదని ప్రధాని వ్యాఖ్యానించడం తీవ్రతకు అద్దం పడుతోంది. నీతి ఆయోగ్ ప్రతిపాదనలు, యుద్ధ ప్రభావంతో భారత స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. సెన్సెక్స్ ఏకంగా ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు మండుతుండటంతో భారత రూపాయి విలువ ఆల్ టైమ్ లో 95.28 వద్ద ట్రేడ్ అవుతోంది.

ఇది సామాన్యులపై నిత్యావసర వస్తువుల ధరల భారం పెంచే ప్రమాదం ఉంది. మరోవైపు, ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపిస్తున్నాయి. నిర్మాణ రంగం ఆగిపోతే లక్షలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోతారని, ఆన్‌లైన్ క్లాసుల వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నాయి. ఒక దేశం వద్ద ఉన్న విదేశీ మారకద్రవ్యం, బంగారం, ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ వద్ద ఆదేశానికి సంబంధించిన కరెన్సీ హక్కులు, ఐఎంఎఫ్ లో సభ్యత్వం తీసుకున్నప్పుడు.. ఆ దేశం రిజర్వ్ చేసిన సొమ్ములో 25 శాతం. ఇలా ఈ నాలుగింటిని కలిపి విదేశీ మారక ద్రవ్య నిల్వలు అని పిలుస్తుంటారు.. ఇవి ఒక దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంటాయి. వీటిని అంచనా వేసి ఆ దేశం ఆర్థికంగా ఏ స్థాయిలో ఉందో అన్ని పనులు అంచనా వేస్తారు.. మూడీస్, ఎస్ అండ్ పీ, ఫిచ్ వంటి సంస్థలు ఫారెక్స్ రిజర్వ్ అధికంగా ఉన్న దేశాలకు అద్భుతమైన రేటింగ్ ఇస్తాయి. ఈ రేటింగ్ గనక అధికంగా ఉంటే.. ఆదేశాలకు తక్కువ వడ్డీకి అప్పులు లభిస్తుంటాయి.

ఉదాహరణకు మనం లోన్ కోసం బ్యాంకు దగ్గరికి వెళ్తే.. మన సిబిల్ స్కోర్ చూస్తుంటారు. అది బాగుంటే బ్యాంక్ అధికారులు లోన్ వెంటనే మంజూరు చేస్తుంటారు.

ఇదే విధానాన్ని దేశాలకు కూడా అప్పులు ఇచ్చే సంస్థ పాటిస్తుంటాయి. ఒక దేశంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గిపోతున్నాయంటే.. విదేశీ పెట్టుబడిదారులు తాము పెట్టిన ఇన్వెస్ట్మెంట్ మొత్తాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు లెక్క. ఒక దేశానికి సంబంధించి ఏడు నుంచి పది నెలల వరకు క్రూడ్ ఆయిల్ కొనుగోలు చేయడానికి డబ్బులు ఉంటే.. ఆ దేశానికి సంబంధించిన పరపతి బాగున్నట్టు లెక్క. ఇప్పుడున్న పరిస్థితుల్లో మనదేశ విదేశీ మారకద్ర నిల్వలు బాగానే ఉన్నాయి. పశ్చిమ ఆసియాలో యుద్ధాలు ముగిసే పరిస్థితి కనిపించకపోవడంతో క్రుడ్ ఆయిల్ ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఎరువుల ధరలు కూడా భారీగా పెరుగుతాయని సమాచారం. దీనివల్ల ఫారెక్స్ నిల్వలు మరింత దారుణంగా కరిగిపోయే ప్రమాదం ఉంది.

మన దేశానికి విదేశాల నుంచి వచ్చే డబ్బులో గల్ఫ్ ప్రాంతం నుంచి అధికంగా వస్తుంది. అక్కడ యుద్ధం వల్ల పరిస్థితులు మారిపోయాయి. మనవాళ్లు పంపే డబ్బు పూర్తిగా తగ్గిపోయింది. పైగా మన ఎగుమతుల వల రావాల్సిన డాలర్ల ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుంది. దీనివల్ల మనకు రావలసిన డబ్బు రాకపోగా.. ఉన్న డబ్బు ఖర్చు అవుతుంది. అందువల్లే ప్రధానమంత్రి ఆ స్థాయిలో హెచ్చరికలు చేశారు. అయితే, దేశ ఆర్థిక భద్రత దృష్ట్యా ఈ కఠిన నిర్ణయాలు తప్పవని బీజేపీ వర్గాలు సమర్థించుకుంటున్నాయి.

## ఆంధ్రాకు పైసలు ఇచ్చిండు

వెంటనే అరెస్ట్ చేయాలి. మేము ఎప్పుడైనా సరే ఆడపిల్లల పక్షమే. వారికి అండగా ఉంటూనే ఉంటాం. ప్రధాని మోడీ వచ్చి తెలంగాణకు పొదుపు సూత్రాలు చెప్పారు. ఆంధ్రాకు మాత్రం పైసలు ఇచ్చారనిఅన్నారు. మహిళ బిల్లు మీద కనీసం ఏమీ మాట్లాడలేదు. మహిళ బిల్లులో ఓబీసీ సబ్ కోటా పెట్టాలి. జనగణనలో ఇళ్ల లెక్క అయిపోయింది. ఇక జన గణన ఉంటుంది. అందుకే కచ్చితంగా వాటిలో ఓబీసీ కాలం పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. కులం తో పాటు ఉపకులం, సామాజిక స్థితిగతులను పరిగణలోకి తీసుకోవాలి. బీసీ రిజర్వేషన్ల కోసం మేము చేసిన రైల్ రైకో కారణంగా ఇవ్వాళ కోర్టుకు వెళ్తున్నాం. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్ట్ కోసం న్యాయబద్ధమైన డిమాండ్ ను మేము చేస్తూనే ఉన్నామని అన్నారు. కృష్ణా నది 3 వందల కిలోమీటర్లు పారుతున్న సరే మహబూబ్ నగర్ జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడి ఉంది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పరిస్థితే ఉన్న అప్పర్ భద్రకు మాత్రం జాతీయ హోదా ఇచ్చారు. మనకు జరుగుతున్న అన్యాయంపై ముఖ్యమంత్రి మాట్లాడాలి. ప్రధానికి జాతీయ హోదా కోసం లెటర్ రాయాలి. మనకు జాతీయ హోదా కోసం పట్టుపట్టాలి. పుష్కరాల నాటికి పోలవరం పూర్తి కావాలంటూ కేంద్ర ఇరిగేషన్ మంత్రి వద్దకు చంద్రబాబు వెళ్లారు. మీ గురువు ని చూసైన రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి. పోలవరం ప్రాజెక్ట్ వద్దకు ఐదుసార్లు ఆయన వెళ్లారు. పనులు వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. కానీ మీరు మాత్రం ఒక్కసారి కూడా పాలమూరు ప్రాజెక్ట్ వద్దకు వెళ్లలేదు. రివ్యూ చేయలేదు. మాట్లాడితే నల్లమల్ల పులిని అని చెప్పుకునే మీ చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. పవర్ ప్రాజెక్ట్ అయిన శ్రీశైలం లో కూడా 331 టీఎంసీలు వాడుకునేలా ఆంధ్రావాళ్లు వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. గోదావరిలో 964 టీఎంసీ ల నీళ్లు వాడుకునే అవకాశం ఉన్నప్పటికీ మనం 220 టీఎంసీలు మాత్రమే వాడుకున్నాం. దీన్ని బట్టే నీళ్ల విషయంలో ఆంధ్రావాళ్లతో పోల్చుకుంటే మనం ఎంత వెనుకబడి ఉన్నామో అర్థం చేసుకోవచ్చు. ప్రతి ప్రాజెక్ట్ వద్ద మూడు అల్టర్ నేట్ లు పెట్టుకున్నారు. సుంకేశులను బారాజ్ చేసుకున్నారు. చెన్నై కి నీళ్లు అని చెప్పి అక్కడకు వెళ్లే కాలువలను డబుల్ చేసుకున్నారు. శ్రీశైలంలో బురద నీళ్లను కూడా తీసుకునేందుకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకున్నారు. కానీ మనం లక్షా 89 వేల కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఖర్చు చేశాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారీగా ఖర్చు చేస్తోంది. కానీ గోదావరి లో పావు, కృష్ణాలో 50 శాతం నీళ్లను కూడా మనం వాడుకోలేదు. అందుకే మేము అధికారంలోకి వచ్చాక కచ్చితంగా నీటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెడుతాం. వాటర్ కమిషన్ ను ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో నీటి నిర్వహణ అంతా వాటర్ కమిషనే చూసుకుంటుంది. సాగు యోగ్యమైన ప్రతి గుంటకు కూడా నీళ్లు ఇస్తాం. ప్రతి మూడు వేల ఎకరాలకు ఒక లష్కర్ ను నియమిస్తాం. మన రాష్ట్రంలో ఉన్న అనేక చిన్న నదులపై ఎక్కడికక్కడ వందేళ్లు బలంగా ఉండే గేట్లతో కూడిన చెక్ డ్యామ్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసినట్లు కొట్టుకుపోయే చెక్ డ్యామ్ లను కాకుండా పటిష్టమైన చెక్ డ్యామ్ లను నిర్మిస్తాం. కృష్ణా నదిలో 771 టీఎంసీలను ఆంధ్రావాళ్లు వాడుకున్నారు. మనం వాటా మొత్తం వాడుకునేలా ఏర్పాట్లు చేసుకోవాల్సిన అవసరముంది. ప్రధాని మోడీ తెలంగాణకు వస్తే బీఆర్ఎస్ కనీసం ఒక్క ప్రశ్న కూడా ఎందుకు అడగలేదు. మన రాష్ట్రాన్నే నీళ్ల కోసం ఏర్పాటు చేసుకున్నాం. దేశంలో 16 రాష్ట్రాల్లో జాతీయ హోదా ప్రాజెక్ట్ లు ఇచ్చినట్లు మనకు కూడా ఇవ్వాలి. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లులను కేంద్రం ఆమోదించేలా చర్యలు చేపట్టాలి. బీసీలకు రాజకీయాలు, విద్య, ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం. ఇందుకోసం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు తిరిగి మా వంతు ప్రయత్నం చేస్తాం. పోలవరం, బనకచర్ల ప్రాజెక్ట్ లు మొదలుపెట్టినప్పుడు మేము సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి లేఖ రాశామని అన్నారు. ఆ లేఖనే రిట్ పిటిషన్ గా వేసి న్యాయపోరాటం కూడా చేస్తాం. కేంద్ర ఇరిగేషన్ మంత్రి సీఆర్ పాటిల్ ను కలిసి తెలంగాణ ప్రాజెక్ట్ ల కోసం మాట్లాడుతాం. నీట్ పేపర్ లీక్ అవటం బాధాకరం. పది రూపాయల డైపర్ లీక్ అవటం లేదు. నీట్ పేపర్ మాత్రం లీక్ అవుతోంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అయిన మన విద్యార్థులను కేంద్రం బాధపెడుతోంది. ఇంత టెక్నాలజీ వచ్చిన తర్వాత కూడా పేపర్ లీక్ అవటం బాధాకరం. తెలంగాణలో రాజకీయ శూన్యతను ప్రశ్నించేందుకు తెలంగాణ రక్షణ సేన ఏర్పడింది. ఈ నెల 20 నుంచి వచ్చే నెల 20 వరకు జెండా పండుగ నిర్వహిస్తాం. నేను కూడా పలు చోట్ల జెండా పండుగ కార్యక్రమానికి హాజరవుతాను. జెండా పండుగ మా పార్టీ నిర్మాణానికి పునాది. జెండా పండుగ నిర్వహణ ద్వారా పదవులు ఇస్తామని అన్నారు.

## మరదలు తనకు దక్కదని హత్య




- యావన్ తమ అమ్మాయి వెంట తిరుగుతున్నాడని ఆగ్రహం
- 5 రోజుల ముందే హత్యకు ప్లాన్

జయభేరి, హైదరాబాద్, మే 13 :

మే 7న సికింద్రాబాద్‌లోని చిలకలగూడలో సంచలనం సృష్టించిన యువకుడు యావన్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఇది పక్కా పథకం ప్రకారం జరిగిన 'ప్రీ ప్లాన్డ్ మర్డర్' అని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి వెల్లడించారు. యువతిని పెళ్లి చేసుకోవాలని భావించిన బావ.. ఆమె ప్రేమ వ్యవహారం నచ్చక బీటెక్ విద్యార్థి హత్యకు ప్లాన్ చేశాడు. మరదలు తనకు దక్కదన్న భయంతో ఆమె ప్రియుడు యావన్‌ను ప్లాన్ చేసి యువతి కుటుంబ సభ్యుల సహకారంతో హత్య చేశాడని పోలీసులు తెలిపారు. 5 ప్రత్యేక బృందాలతో ఈ కేసు దర్యాప్తు చేసి మొత్తం 10 మందిని అరెస్ట్ చేయగా, వారిలో ఒకరు మైనర్ బాలుడు ఉన్నట్లు వెల్లడించారు. సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. యావన్, అమ్మాయి స్కూల్ రోజుల నుంచి ఫ్రెండ్స్. ఈ క్రమంలో గత రెండేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ విషయం తెలిసిన యువతి కుటుంబ సభ్యులు గతంలోనే యావన్‌ను హెచ్చరించారు. అయినప్పటికీ యావన్ తమ అమ్మాయి వెంట తిరుగుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు అమ్మాయి బావ అల్లబోయిన సాయికిరణ్ ఆమెను వివాహం చేసుకోవాలని భావించాడు. కుటుంబసభ్యులు సైతం అందుకు సిద్ధంగానే ఉన్నారు. వారు వినకపోవడంతో, యువతి బావ అల్లబోయిన సాయి కిరణ్ (A1) హత్యకు ప్లాన్ వేశారు. సాయి కిరణ్ చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో అతడిపై గతంలో కేసులు ఉన్నాయి. యువతిని తాను పెళ్లి చేసుకోవాలని భావించిన సాయి కిరణ్, ఈ హత్యకు ప్రధాన సూత్రధారిగా వ్యవహరించారు.

అరెస్టైన నిందితుల వివరాలు

ఏ1 సాయి కిరణ్ (అమ్మాయి బావ)
ఏ2 రాజాం పరమేశ్ (అమ్మాయి అన్న)
ఏ3 రాజాం వంశీకృష్ణ
ఏ4 రాజాం మనీశ్
ఏ5 శ్రీగిరి రాహుల్
ఏ6 కుచ్చుల శివనందన్
ఏ7 రాజాం నరసింహ (అమ్మాయి తండ్రి)
ఏ8 రాజాం శ్రీశైలం (అమ్మాయి బాబాయ్)
ఏ9 రాజాం మల్లేశ్ (అమ్మాయి బాబాయి)
ఏ10 మైనర్ బాలుడు

5 రోజుల ముందే హత్యకు ప్లాన్..

యావన్ హత్యకు ఐదు రోజుల ముందే నిందితులందరూ కలిసి రెక్కి నిర్వహించారు. మే 7 అర్ధరాత్రి యావన్‌ను ప్లాన్ ప్రకారం దాడి చేసి హత్య చేశారు. 16, 17 సార్లు కత్తితో పొడవగా తీవ్ర రక్తస్రావంతో అతడు చనిపోయాడు. యావన్ ఓ స్నేహితుడి ఇంటి వద్ద ఉన్నాడని తెలుసుకుని ఈ గ్యాంగ్ అక్కడికి వెళ్లి ఒక్కసారిగా యావన్‌పై కత్తితో దాడి చేయగా అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ కేసులో యువతి బావ, తండ్రి, బాబాయ్‌లు, సోదరుడు, కజిన్ బ్రదర్స్ సహా మొత్తం 9 మంది నిందితులతో పాటు ఒక మైనర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఐదు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుల వద్ద నుండి ఒక కత్తి, మొబైల్ ఫోన్లు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఇద్దరికి గాంజా పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని డీసీపీ వెల్లడించారు. డ్రగ్స్ టెస్టులో ఏ5 శ్రీగిరి రాహుల్, ఏ6 కుచ్చుల శివనందన్‌కు గంజాయి పాజిటివ్ వచ్చినట్లు గుర్తించారు. నిందితుల్లో సగం మంది 21, 22 ఏళ్లలోపే వారే ఉన్నారు. చిన్న వయసులోనే యువకులు హత్య కేసుల్లో ఇరుక్కుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని.. దురలవాట్ల కారణంగానే ఇలా ప్రవర్తిస్తున్నారని డీసీపీ రక్షిత కృష్ణమూర్తి పేర్కొన్నారు.

# నీట్ 2026 పేపర్ లీకేజీ మోడీ ప్రభుత్వ ఘోర వైఫల్యం

- 22 లక్షలకుపైగా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన కేంద్ర ప్రభుత్వం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి
- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రధాన్ దిష్టిబొమ్మ దగ్ధం




**జయభేరి, హైదరాబాద్ :**

దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాల ఆశలను నీట్ 2026 పరీక్ష మరోసారి అవినీతి, నిర్లక్ష్యం, కోచింగ్ మాఫియా - అధికార యంత్రాంగం కుమ్మక్కు కారణంగా విద్యార్థుల శాపంగా మారిందని, నీట్ పరీక్షను నిర్దిష్టంగా నిర్వహించలేకపోయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని అంబేద్కర్ కూడలి వద్ద ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ.. మే 3న నిర్వహించిన నీట్ 2026 పరీక్షలో పేపర్ లీకేజీ, భారీ అక్రమాలు బయటపడటంతో కేంద్ర ప్రభుత్వం పరీక్షను రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు . దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. ఇది కేవలం ఒక పరీక్ష వైఫల్యం కాదని, మోడీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. “పారదర్శకత”, “డిజిటల్ ఇండియా”, “అమృత కాలం” అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, విద్యార్థులకు కనీస భద్రతతో పరీక్ష కూడా నిర్వహించలేకపోయిందని విమర్శించారు. 2024లో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమైనప్పటికీ, అప్పట్లో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోలేదన్నారు . అదే నిర్లక్ష్యం ఇప్పుడు మరింత పెద్ద స్కాండల్‌గా మారిందని, ఇది యాదృచ్ఛికం కాదని, పరీక్షా వ్యవస్థను కోచింగ్ మాఫియా, అవినీతి వలయం, కార్పొరేట్ ప్రయోజనాలకు అప్పగించిన కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితమన్నారు . ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు నిరసనలు చేపడుతున్నాయని . కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నీట్ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(NTA ) ను ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేసారు. పరీక్ష రద్దుతో లక్షలాది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, పేద, మధ్యతరగతి కుటుంబాలు కోచింగ్, హాస్టల్, ప్రయాణ ఖర్చులతో ఆర్థికంగా కుదేలయ్యారని, విద్యార్థుల ఒక సంవత్సరం భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు . నిజాయితీగా చదివిన విద్యార్థుల నమ్మకాన్ని వ్యవస్థ ఛిద్రము చేసిందన్నారు . కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, NTA ను పూర్తిగా ప్రక్షాళన చేసి, అవినీతికి పాల్పడిన అధికారులను అరెస్ట్ చేయాలని, నీట్ 2026 పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ జరపాలని, కోచింగ్ మాఫియా - అధికారుల - రాజకీయ సంబంధాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని, విద్యార్థులకు ఎటువంటి అదనపు ఫీజులు లేకుండా, పూర్తి భద్రతతో మళ్లీ పరీక్ష నిర్వహించాలని, విద్యార్థుల మానసిక, ఆర్థిక నష్టానికి కేంద్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించాలని, జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా మార్చాలని, దేశ యువత భవిష్యత్తుతో ఆటలాడే ప్రభుత్వాలను చరిత్ర క్షమించదన్నారు . విద్యను వ్యాపారంగా మార్చి, పరీక్షలను అవినీతి కేంద్రాలుగా మార్చిన మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థియువజన ఉద్యమాలను దేశవ్యాప్తంగా మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, వికాస్, మురళి, నేతలు రవళి, కిరణ్మయి, దీప్తి, కుమార్, నదీమ్, మురళీకృష్ణ, పరమేష్, ప్రదీప్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు అభివృద్ధి పనుల కోసం రూ.25 లక్షల నిధులను

**జయభేరి, కాప్రా :**

సైనిక్‌పురి పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్క్ అభివృద్ధి కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్క్ పరిసరాల్లో వాష్‌రూమ్‌ల నిర్మాణం, సీసీ రోడ్డు అభివృద్ధి పనుల కోసం రూ.25 లక్షల నిధులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రాంత ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తన లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సైనిక్‌పురి ప్రాంత అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. పార్క్‌కు వచ్చే వృద్ధులు, మహిళలు, పిల్లలకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో గంగపుత్ర సంఘం నూతన భవనాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గంగపుత్రుల సంక్షేమం, అభివృద్ధికి తాను కృషి చేస్తానని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గంగపుత్ర సంఘం భవనం నిర్మాణం సంఘ కార్యకలాపాలకు, సామాజిక సేవా కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. స్థానిక ప్రజలు, సంఘ నాయకులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవనం నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, నాయకులు, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**జయభేరి, యాదగిరిగుట్ట, మే13 :**

యాదగిరిగుట్టలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు స్థానిక జర్నలిస్టులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వం స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. యాదగిరిగుట్టలో ప్రెస్ క్లబ్ భవనానికి ప్రత్యేక నిధులు కేటాయించి,అవసరమైన పనులు పూర్తి చేయించాలని కోరారు. యాదగిరి కొండపైన మీడియా పాయింట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జర్నలిస్టులు రాగి సహదేవ్, రాయగిరి పాండుగౌడ్, బూడిద శ్రీహరి,కైరంకొండ నవీన్, కళ్లెం సంపత్ తండా జహంగీర్ గౌడ్, పేరబోయిన నర్సింహ, బబ్బూరి గిరి,గొట్టిపర్తి ఉపేందర్,గుండ్లపల్లి సత్యంగౌడ్,మాటూరి ప్రభాకర్ గౌడ్,విక్రమ్,బబ్బూరి రంజిత్, జగిని విజయ్ ,గుండ్ల వెంకటేష్ గౌడ్, నల్ల ఇంద్రసేనారెడ్డి,కీసరి కిషన్, బోదానపు నరేందర్,గౌళికార్ భాను,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

- సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ బొత్త రాములు



**జయభేరి, తుర్కపల్లి, మే 13:**

దాన్యం కొనుగోలు విషయంలో రైతులను బిఆర్ఎస్ నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామ సర్పంచ్ బొత్త రాములు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఆయన మాట్లాడుతూ గత నెల 28వ తేదీన గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆ రోజు వరకు దాన్యం కొనుగోలు కేంద్రంలో రెండు రాశులు మాత్రమే ఉన్నాయని, అప్పటినుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నడుస్తుందని, రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ నాయకులు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులను అయోమయానికి, ఆగమాగానికి గురిచేస్తూ అప్పు త్రోవ పట్టిస్తున్నారని అన్నారు. రైతుల పక్షపాతి బీర్ల ఐలయ్య విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పెద్దగొల్ల కిష్టయ్య, జూపల్లి తిరుపతి, ఆలేటి శ్రీశైలం, గజం చింటూ, మాడిశెట్టి మహేందర్, వలబోయిన ఆంజనేయులు, ఆవుల కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## నాచారం పీఎస్ పరిధిలో రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

**జయభేరి, మేడ్చల్ :**

నాచారం పీఎస్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొంది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు మృతి చెందారు. మృతులు మౌలాలి కి చెందిన గణేష్, గంగాధర్ గా గుర్తించారు. వీరు ఇద్దరు డైలీ కూలీ పని చేస్కుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణం కావచ్చని పోలీసుల అనుమానం. కారు లో వున్న వారు పరారీలో వున్నారు. నాచారం పోలీసులు గాలిస్తున్నారు. నాచారం పోలీస్ స్టేషన్ వద్ద న్యాయం చేయాలి అంటు బాధితుల బంధువులు ఆందోళన కు దిగారు.

## ఆటో బోల్తా.. బాలుడు మృతి

- 13 మందికి గాయాలు
- మహబూబ్ నగర్ కలెక్టరేట్ వద్ద ప్రమాదం
- క్షతగాత్రులంతా దమగ్నాపూర్ వాసులు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో బుధవారం ఆటో బోల్తా పడడంతో ఒక బాలుడు మృతి చెందగా మరికొంత మంది గాయపడ్డారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో వారిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చిన్న చింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది బొలెరో ఆటోలో భూత్పూర్ మండలం కొత్త మొల్గరలో జరిగిన వివాహ శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దమగ్నాపూర్ గ్రామానికి చెందిన మండ్ల నాగరాజ్ కుమారుడు సాయి హర్షిత్ మృతి చెందాడు. మరి కొంతమంది గాయపడ్డారు. గాయపడ్డ వారిని హుటాహుటిన పోలీసులు చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో నారాయణ గౌడ్, కొండన్నల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ తరలించారు.

## అత్యంత ఘనంగా శోభా రాణి వెంకటేష్ గుప్తా జన్మదిన వేడుకలు

**జయభేరి, మేడిపల్లి :**



ప్రజా నేత. సామాజిక సహృ దయస్నేహ శాలి. మాజీ కార్పొరేటర్ వాసవి నగర్ లో శ్రీ పరమేశ్వరి శివాలయ స్థలదాత పొద్దుటూరి శోభా రాణి వెంకటేష్ గుప్తా జన్మదిన వేడుకలు రా చెరువు ప్రాంత అన్ని కాలనీల ప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుప్తా దంపతులు మాట్లాడుతూ.. మీ అందరి ఆధారాభిమానాలు మాకు చాలా సంతోషం కలిగించాయి అని ఇక ముందు కూడా అందరం ఒక కుటుంబం లాగా ఉందాం అని మాకు ఈ రోజు జీవితంలో మరిచి పోనీ రోజు అని ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త రా చెరువు పరిరక్షణ సమితి సభ్యులు డా లక్ష్మీవీరమల్లు మాట్లాడుతూ అన్ని కాలనీల పిల్లలు మీ కుటుంబం అనుకోవాలి అని వారికి మీ ఆదరణ. సూచనలు. అత్యంత అవసరం ఉంది అని ఆ దేవుడు మీ కుటుంబానికి అష్టైశ్వర్యం.ఆరోగ్యం దేవుడు మీకు ఇవ్వాలని ఆశిస్తున్నాను అని చెప్పారు.k. చెంద్ర శేఖర్. మోహన్. రాజశేఖర్. నాగరాజు. వేణు మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు నిండు నూరేళ్ళు జరుపుకోవాలని అదే విదంగా మీకు దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు ఇంకా ఈ కార్యక్రమం లో కోటేశ్వర్. రమేష్. గాంధీ. రత్నాకర్ రెడ్డి. కైలాసం. అడ్వకేట్ అంజన్న. శ్రీనివాస్ గుప్తా అనేకమంది పాల్గొని వెంకటేష్ గుప్తాకి సన్మానం చేసి కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేసారు వెంకటేష్ గుప్తా కుటుంబ సభ్యులు సైతం ఈ సంతోషంలో పలుపంచుకొన్నారు చివరగా వెంకటేష్ గుప్తా గారు మాట్లాడుతూ మనం అందరం ఇలాగే కలిసి మెలసి ఉందాం అనినా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మీ అందరికి ధన్యవాదములు తెలిపారు.

## అండర్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాకే సీసీ రోడ్లు వేయండి

- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట, మే13 :**



యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కాకుండా అండర్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాకే సిసి రోడ్లు వేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశించారు. బుధవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 9,10, 12 వార్డులలో ఉదయం 6 గంటల నుండి 8గంటల వరకు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మార్నింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు,సీసీ రోడ్లు, పారిశుధ్యం,తాగునీటి, కరెంటు లో వోల్టేజ్ వంటి సమ స్యలపై అక్కడికక్కడే అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేసి, అనంతరం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులతో పాటు గుత్తేదారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్,కౌన్సిలర్లు సాధునేని ధనలక్ష్మిమధుకర్, బబ్బూరి శ్రీధర్ గౌడ్,ముక్కెర్ల మల్లేష్ యాదవ్, బూడిద మధు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షరీఫ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బందారపు బిక్షపతి గౌడ్,డీసీసీ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్.గిరిధర్, కాంగ్రెస్ నేతలు పెల్లిమెలి శ్రీధర్ గౌడ్,గౌళికార్ రాజేష్, బాల్ రెడ్డి,గుడ్ల నరేష్,అరుణ్,సలాం, పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట తరహాలో కురుమూర్తి దేవస్థానాన్ని తీర్చిదిద్దుతాం

- దేవస్థానం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న..
- అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేవస్థానం వద్దకు తీసుకు వచ్చాం
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
- కురుమూర్తి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం
- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే తో కలిసి హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిరచింతకుంట మండలం లోనున్న శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని యాదగిరిగుట్ట తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. కురుమూర్తి దేవస్థానం వద్ద బుధవారం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, అందులో భాగంగా ముఖ్యమంత్రిని స్వయంగా కురుమూర్తి దేవస్థానానికి తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి భక్తుల సౌకర్యార్థం ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి 110 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని, పనులు వేగంగా సాగుతున్నాయని, త్వరలో పనులు పూర్తయి భక్తులకు అందుబాటులోకి వస్తుందన్నారు. అంతేకాక దేవాలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి (కాటేజెస్, కళ్యాణమండపం) అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపామని, అదేవిధంగా దేవాలయ అభివృద్ధి పనులకు సంబంధించి పలువురు దాతలను సంప్రదిస్తున్నామని అన్నారు.అదేవిధంగా స్నేహ కంపెనీ యజమాన్యంతో చర్చించి, వారితో ఆలయ మహామండప నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. పేదల తిరుపతి గా పేరుగాంచిన కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, కురుమూర్తి దేవస్థానాన్ని యాదగిరి గుట్టలా అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల పనిచేస్తున్నామని అన్నారు.నూతన పాలక మండలి సభ్యులు భక్తులకు అందుబాటులో ఉండాలని కోరుతూ, ఈ సందర్భంగా నూతన పాలకమండలికి ఎమ్మెల్యే జియంఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచి కుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ...కురుమూర్తి స్వామి చాలా మహిమ గల దేవుడని, అనుకున్న కోరికలు నెరవేరుతాయని, దేవుడి ఆశీస్సులతో ఇక్కడికి నాలుగు సార్లు రావడం జరిగిందన్నారు. నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

**దేవస్థానం చైర్మన్ గా బత్తుల బాలరాజ్ ప్రమాణ స్వీకారం..**

శ్రీ కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గా భక్తుల బాలరాజ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే పాలక మండలి సభ్యులుగా మహిపాల్ రెడ్డి,వేగానాథ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, భరత్ రెడ్డి, బాల్ రాజ్ లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన ఆహుతులకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొత్త అరవింద్ కుమార్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భక్తులు పాల్గొన్నారు.



## తుర్కపల్లిలో హనుమాన్ శోభాయాత్ర

**జయభేరి, తుర్కపల్లి, మే 13 :**

తుర్కపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీ హనుమాన్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నుండి ప్రధాన చౌరస్తా వరకు భక్తులు భారీ శోభాయాత్ర నిర్వహించారు. హరే రామ నామ సంకీర్తనలు భక్తి గీతాల మధ్య పురవీధులు మారుమోగాయి. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని జై హనుమాన్ నినాదంతో యాత్రను కొనసాగించారు. ఆధ్యాత్మిక ఉత్సవాల మధ్య సాగిన ఈ ఊరేగింపులో భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశికం జగదీష్, తిప్పారం నాగేష్, మడిగే వెంకటస్వామి, కందుకూరి అమర్నాథ్, కందుకూరి వేణు, బోయిన కిరణ్, పాముల జంగయ్య, కట్కూరి వెంకటేష్, కోట జహంగీర్, ఇమ్మడి సంతోష్, బోయిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు


## ఇండ్ల జాబితాను పరిశీలించిన తహసిల్దార్



**జయభేరి, తుర్కపల్లి, మే 13 :**

తుర్కపల్లి మండల కేంద్రంలో బుధవారం ఇండ్ల జాబితాను తాసిల్దార్ రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేటర్లకు కేటాయించిన బ్లాకులో ఏ ఒక్క భవనమును వదిలివేయకుండా, పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని నెంబర్ రింగును వేయాలని కోరారు. సూపర్వైజర్లు వారికి కేటాయించిన ఎన్యుమరేటర్ల బ్లాక్ లను పరిశీలించమని పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలని అన్ని ఇండ్లు సర్వే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్ పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయవాది సుడిగాలి పర్యటన



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో బుధవారం హైకోర్టు న్యాయవాది, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి సుడిగాలి పర్యటన జరిపారు. ఆయా గ్రామాలలో జరిగిన వివాహాలలో పాల్గొని నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఇదే తరహాలో గత కొన్ని రోజులుగా సరోజ్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం లోని ఆయా మండలాలలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. నిరుపేదల వివాహాలకు పుస్తెల తో పాటు, మృతుల కుటుంబాలకు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. అలాగే దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపతో పాటు దేవాలయాల నిర్మాణాలకు కూడా తమవంతు సహకారాన్ని అందిస్తున్నారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. పిలిస్తే పలికే నాయకుడిగా నియోజకవర్గంలో మంచి పేరు ప్రతిష్టలు సాధించారు. దీంతో సరోజ్ రెడ్డి పనితీరుపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు బుధవారం రైతులు 124 క్వింటాళ్ల ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకోవచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ. 2413 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ. 2163 ధర పలికింది.35 క్వింటాళ్ల ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి కింటాల్ కు అత్యధికంగా రూ. 1500 ధర పలికింది. అలాగే అతి తక్కువ రూ.1100 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## వ్యాపార సదుపాయాలు ప్రారంభోత్సవం



**జయభేరి, కొండ మల్లేపల్లి :**

కొండమల్లేపల్లి మండలం గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాట్లు చేసిన వ్యాపార సదుపాయాలు అనుగుణంగా JB రోడ్డులో 4 షాపులు ను ప్రారంభించిన సర్పంచి యుగంధర్ రెడ్డి సర్పంచి మాట్లాడుతూ వ్యాపారాలకు అనుకూలమైన షాపులను కొండమల్లేపల్లి JB రోడ్డులో షాపులను అద్దెకు ఇవ్వబడునని అన్నారు కొండమల్లేపల్లి ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొనగలరు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓ డాకు నాయక్ ఉపసర్పంచ్ భర్త పద్మ వెంకటయ్య వార్డు నెంబర్స్ ఊరే నరేష్, బిజిలి లింగం, బత్తుల మమత విజయ్, ముచ్చర్ల మాధవి కరుణాకర్,మౌలానా, పర్వత కొండల్ ,వస్కల స్వప్న శ్రీను, అందుగుల పూజ వెంకటేష్, వస్కల బక్కులయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే వెంట యెన్నం, స్థానిక మున్సిపాలిటీ డిప్యూటీ మేయర్
- తీవ్రంగా గాయపడ్డ వారిని నిమ్స్ కు తరలింపు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పరామర్శించారు. చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది బొలెరో వాహనంలో భూత్పూర్ మండలం కొత్త మొల్గరలో జరిగిన శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా మహబూబ్ నగర్ లోని కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో వారు ప్రయాణిస్తున్న బొలెరో వాహనం బోల్తా పడింది.

ఈ ప్రమాదంలో దమగ్నాపూర్ గ్రామానికి చెందిన మండ్ల నాగరాజ్ కుమారుడు సాయి హర్షిత్ మృతి చెందగా, మరికొంతమంది గాయపడ్డారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ పుటాహుటిన స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ యం. సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తదితర నాయకులతో కలసి మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. వైద్యులు, హాస్పిటల్ సూపరింటెండెంట్ లతో కలిసి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పరిస్థితి విషమంగా ఉన్న నారాయణ గౌడ్, కొండన్న లను నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే వింటా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం వర్క్ షాప్ సమావేశం


**జయభేరి, దేవరకొండ :**



మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండలో ఈరోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా దేవరకొండ డివిజన్ పరిధిలోని సర్పంచుల ఫోరం వర్క్ షాప్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా వారు ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణకు మనమంతా కృషి చేయాలని గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని కాబట్టి గ్రామంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను పరిరక్షించాలని దానికి సర్పంచులు గ్రామంలో గ్రామ సభల ద్వారా వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పించి ప్రభుత్వ బడులలో విద్యార్థులు చేరే విధంగా అందరూ కృషి చేయాలని సర్పంచుల ఫోరం దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్ (మైనంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్) పిలుపునిచ్చారు. కళాశాల ఎన్రోల్మెంట్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా దేవరకొండ డివిజన్ లోని ఆరు మండలాల సర్పంచులు మా కళాశాలను సందర్శించి మా కళాశాల అడ్మిషన్ బ్రోచర్ను ఆవిష్కరించడం, ప్రభుత్వ విద్యాసంస్థలను పరిరక్షించాలని తీర్మానం చేయడం ఎంతో ఆనందకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్, ఎంపీడీవో డానియల్, స్పైడర్ మాన్ వివిధ మండలాల ఎంఈఓ లు, వివిధ గ్రామాల సర్పంచులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలలో ఎమ్మెల్యే జీఎంఆర్

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండలం అడవి అజిలాపురం, చిన్నరాజమూర్, నార్లోని కుంట గ్రామాల్లో ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తమ కుటుంబం తరపున నూతన వస్త్రాలను అందజేసి వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చిన్న రాజమూర్, దాడి తండా, నార్లోని కుంట గ్రామాల్లో పలు వివాహాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశం మహోత్సవంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు

**జయభేరి, చింతపల్లి :**

మండల కుర్మేడ్ గ్రామానికి చెందిన కుంబం మహేష్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్. ఈ కార్యక్రమంలో సాగర్ రావు,కుర్మేడ్ మాజీ MPTC కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, సర్పంచ్ లాలయ్య,కేతావత్ కిషన్ నాయక్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య



**జయభేరి, చింతపల్లి :**

సుద్దపల్లి వాస్తవ్యులు గ్యార వెంకటయ్య కుమారునీ పెళ్లి వేడుకలో పాల్గొన్న సు మాజీ ఎంపీటీసీ గ్యార వెంకయ్య (చంటి బాబు) యం.పి. టి.సి సుద్దపల్లి, అన్న బోయిన పల్లి పర్వపాక రాములు గ్యార ఆంజనేయులు ఏర్పుల రాజ్ కుమార్ అడ్వకేట్ ,గ్యార అంజయ్య మాదిగ పరిశుద్ధ కార్మికుడు జి. శ్రీను జి.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష రద్దు కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఫల్యమే

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆరోపణ

**జయభేరి, దేవరకద్ర :**

నీట్ పరీక్ష రద్దు కేంద్ర బిజెపి ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వైఫల్యమేనని మహబూబ్ నగర్ జిల్లా దేవజిల్లానియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆరోపించారు. 9 సంవత్సరాల్లో ఇప్పటివరకు 4 సార్లు పేపర్ లీకులు జరిగాయన్నారు. ఇది పూర్తిగా కేంద్ర బీజేపీ సర్కార్ వైఫల్యం అన్నారు. పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అకాడమిక్ ఇయర్ దెబ్బతింటుందన్నారు. తల్లిదండ్రులు ఖర్చు చేసి పిల్లలను చదివిస్తుంటే, పేపర్ లీకులు, పరీక్షల రద్దులతో వారి ఆశలు దెబ్బతింటున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తపరిచారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనపై బాధ్యత వహించి క్షమాపణ చెప్పడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు నష్టపోకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# సినీ హీరోలను వాడేసుకుంటున్న ఫ్యాన్



**జయభేరి, విజయవాడ, మే 13 :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చాలా విచిత్రంగా ఉంటాయి. వ్యూహాత్మకంగా కూడా ఉంటాయి. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా చేసే ప్రయత్నాలు బాగా ఆకట్టుకుంటాయి. ప్రధానంగా సినీ హీరోల అభిమానులను తన వైపునకు తిప్పుకునే ప్రయత్నంలో వైసిపి చేసే రాజకీయం మామూలుగా ఉండదు. ప్రస్తుతం టాలీవుడ్ ప్రముఖ హీరోల అభిమానులను వారికి తెలియకుండానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టర్న్ చేసుకోగలదు. అంత గొప్ప వ్యూహం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సొంతం. టిడిపి కూటమికి సినీ గ్లామర్ ఉంది. నందమూరి తో పాటు ఇతర సినీ పెద్దల అభిమానం ఉంది. జనసేనకు మెగా కాంపౌండ్ వాల్ నుంచి బలమైన సపోర్ట్ లభిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఆ స్థాయిలో లేదు. అందుకే ప్రముఖ హీరోల అభిమానులను వైసీపీ వైపు తిప్పుకునేందుకు సోషల్ మీడియాలో పెద్ద ప్రయత్నమే చేసింది. ఆ హీరోలంతా జగన్మోహన్ రెడ్డికి అభిమానులు అన్నట్టు సోషల్ మీడియాలో బిల్డప్ ఇస్తోంది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ విషయంలో అటువంటి ప్రచారమే చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇప్పటికీ చేస్తూనే ఉంది. ప్రభాస్ పెదనాన్న రెబల్ స్టార్ కృష్ణంరాజు. ఆయన బిజెపిలో ఉండేవారు. బిజెపి నేతగానే చనిపోయారు. ఒకానొక దశలో కృష్ణంరాజు జనసేనలో చేరుతారని అప్పట్లో ప్రచారం నడిచింది. అయితే ఆయన అకాల మృతి చెందారు. ఆ సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. కృష్ణంరాజు స్వగ్రామంలో పెద్ద కర్మ నిర్వహించారు. ఆ సమయంలో అయితే రాజశేఖర్ రెడ్డి పై కృష్ణంరాజుకు ఎంతో అభిమానం ఉండేదన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ చేశారు. సహజంగానే రాజకీయ సినీ రంగాలకు దగ్గర సంబంధాలు ఉంటాయి. అప్పట్లో కృష్ణంరాజును రాజా అని రాజశేఖర్ రెడ్డి సంబోధించేవారని స్వయంగా రెబల్ స్టార్ ప్రకటించారు. దానిని పట్టుకొని యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ తమ వాడే అన్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే దీనిని గుర్తించిన కృష్ణంరాజు భార్య ఏకంగా కూటమికి మద్దతు ప్రకటించడంతోపాటు ప్రచారం చేశారు. అయినా సరే ఇప్పటికీ ప్రభాస్ అభిమానులను వైసీపీ వైపు తిప్పుకోవడానికి ఆ పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులను సైతం వైసీపీ నిత్యం ఆకర్షిస్తూనే ఉంటుంది. నందమూరి, నారా ఫ్యామిలీలతో జూనియర్ ఎన్టీఆర్ కు గ్యాప్ ఉందంటూ ప్రచారం చేయడంలో వైయస్సార్ కాంగ్రెస్ సోషల్ మీడియా ముందుంటుంది. మంత్రి నారా లోకేష్ కోసం జూనియర్ ఎన్టీఆర్ ను పార్టీలో తొక్కేశారు అంటూ ప్రచారం చేయడంలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పాత్ర ఉంది. సినిమాలే ప్రపంచంగా బతుకుతున్నారు జూనియర్ ఎన్టీఆర్. రాజకీయాల గురించి పట్టించుకునే స్థాయిలో లేరు ఆయన.

అయితే అయిన దానికి కానీ దానికి ఫ్యాన్స్ మధ్య విభజన రేఖ గీసి.. వారిని తమ వైపు తిప్పుకునే పనిలో ఉంటుంది వైయస్సార్ కాంగ్రెస్. ఎప్పటికప్పుడు చంద్రబాబుతో పాటు లోకేష్ కు చెక్ పెట్టాలని జూనియర్ ఎన్టీఆర్ పేరును తెరపైకి తీసుకొస్తూ వివాదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అల్లు అర్జున్ విషయంలో అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అతిగా వ్యవహరించింది అని చెప్పవచ్చు. మెగా కాంపౌండ్ వాల్ నుంచి అల్లు అర్జున్ ను వేరుచేసి చూపడంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాత్ర ఉంది. మొన్నటి ఎన్నికలకు ముందు తనకు అత్యంత ఆత్మీయుడైన ఓ వైసిపి అభ్యర్థికి సంఘీభావం తెలుపుతూ మద్దతు ప్రకటించారు అల్లు అర్జున్. అది మొదలు అల్లు అర్జున్ తమ వాడే అని చెప్పుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. ఆయన సినిమాలు విడుదలైనప్పుడు హంగామా చేస్తూనే ఉంది. కేవలం పవన్ కళ్యాణ్ ను దృష్టిలో పెట్టుకొని.. మెగా ఫ్యామిలీతో అల్లు అర్జున్ కు విభేదాలు ఉన్నాయని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం వెనుక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంది. అలా అల్లు అర్జున్ అభిమానులను తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నం అన్నమాట. మహేష్ బాబును సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వదల్లేదు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తో సూపర్ స్టార్ కృష్ణకు మంచి సంబంధం ఉండేది. కృష్ణ వియ్యపురాలు గల్లా అరుణ కుమారి కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. కృష్ణ సిఫారసులతో రాజశేఖర్ రెడ్డి అప్పట్లో ఆమెను క్యాబినెట్లో తీసుకున్నారని కూడా ఒక టాక్ ఉంది. పైగా స్వతహాగా ఎన్టీఆర్ను వ్యతిరేకించిన కృష్ణ కాంగ్రెస్ పార్టీలోనే సుదీర్ఘకాలం కొనసాగారు. అయితే రాజశేఖర్ రెడ్డి పై ఉన్న గౌరవంతోనే కృష్ణ సోదరుడు ఆదిశేషగిరిరావు జగన్ వెంటే అడుగులు వేశారు. అక్కడ తగినంత ప్రాధాన్యం లేకపోవడంతోనే ఆదిశేషగిరిరావు టిడిపిలోకి వచ్చేసారు. గల్లా అరుణ కుమారి తో పాటు ఆమె కుమారుడు జయదేవ్ సైతం టిడిపిలోకి వచ్చారు. జయదేవ్ స్వయానా మహేష్ బాబు బావ. రెండుసార్లు గుంటూరు ఎంపీగా గెలిచిన జయదేవ్ ను వెంటాడారు జగన్మోహన్ రెడ్డి. అందుకే మొన్నటి ఎన్నికలకు ముందు ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు జయదేవ్. అయినా సరే మహేష్ బాబును తమ వాడిగా చూపి ఓట్లు కొల్లగొట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. అయితే సోషల్ మీడియా యుగం కాబట్టి ప్రజలకు అన్ని తెలుసు. ముఖ్యంగా హీరోల అభిమానులకు సైతం నేటి రాజకీయాల పట్ల స్పష్టమైన అవగాహన ఉంది. అయినా సరే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానుల ఓట్ల కోసం తపన పడుతోంది.



# చిన్నరాజమూర్ లో ఎమ్మెల్యే జిఎంఆర్ పూజలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే జీఎంఆర్ దేవాలయానికి వెళ్లి పలు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయంలో పురోహితులు ఎమ్మెల్యే పై అక్షింతలు చల్లి ఆశీర్వచనం పలికారు. అలాగే తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం గ్రామ నాయకులతో కలిసి దేవస్థానం అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన హైకోర్టు న్యాయవాది



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా అనంత మారుతి గార్డెన్ లో బుధవారం భూత్పూర్ మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన నూతన వధూవరులను హైకోర్టు న్యాయవాది, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి ఆశీర్వదించారు. హస్నాపూర్ మాజీ సర్పంచ్ నరసింహ యాదవ్ కుమారుడు రాజ్ కుమార్ వివాహానికి సరోజ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాహాలకు హాజరైన ప్రశాంత్ రెడ్డి



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని పలు వివాహాలకు బుధవారం దేవరకద్ర నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు.

# ఉండన్నా.. బొట్టు పెడతా..

- ఎమ్మెల్యే జిఎంఆర్ కు తిలకం దిద్దిన బాలిక



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) కు దేవరకద్ర నియోజకవర్గం లో ప్రజల నుండి వస్తున్న ఆదరణ చెప్పనవసరం లేదు. ఎమ్మెల్యే జిఎంఆర్ ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వృద్ధులు, మహిళలు, యువకులు ఎమ్మెల్యే పనితీరుకు నిరాజనాలు పలుకుతున్నారు. అందులో భాగంగానే దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మదనాపురం మండలం నెల్విడి, నర్సింగాపూర్ గ్రామాలలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు వెళ్లిన ఎమ్మెల్యేకు ఆయా గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అంతేకాకుండా ఎమ్మెల్యే జిఎంఆర్ నుదుటున ఉండన్న.. బొట్టు పెడతా అని.. ఓ బాలిక దగ్గరకు వచ్చి తిలకాన్ని దిద్ది అందరి దృష్టిని ఆకట్టుకుంది. దీంతో ఆ బాలికను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆప్యాయతతో పలకరించారు.




# గోపన్ పల్లి ప్రధానోపాధ్యాయుడికి ప్రశంసలు

- ఎఫ్ ఆర్ ఎస్ లో 90 శాతం కంటే ఎక్కువ హాజరు
- ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ హఖ్ కు ప్రశంసా పత్రాన్ని పంపించిన పాఠశాల విద్యా కమిషనర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం గోపన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న అబ్దుల్ హఖ్ కు బుధవారం పాఠశాల విద్యా కమిషనర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ ప్రశంసా పత్రాన్ని పంపించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో ప్రవేశపెట్టిన ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదులలో 90 శాతం కంటే ఎక్కువ హాజరుతో జడ్పీహెచ్ఎస్ గోపన్ పల్లి ప్రధానో పాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ హఖ్ కు ఈ ప్రశ్న పత్రాన్ని ఆయన పంపించారు. ప్రభుత్వ పాఠశాలలో నిబద్ధతతో పనిచేసే వారికి ఒక ప్రేరణగా ఇది పని చేస్తుందని, అలాగే ఓ ప్రశంసా పత్రం సంతోషాన్ని కలిగించిందని అబ్దుల్ హఖ్ ఈ సందర్భంగా తెలిపారు. తనకు ప్రశంసా పత్రాన్ని పంపించినందుకు కమిషనర్ కు ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ హఖ్ ధన్యవాదాలు తెలిపారు.



GOVERNMENT OF TELANGANA
SCHOOL EDUCATION DEPARTMENT
TELANGANA RISING CURE • PURE • RARE
CERTIFICATE OF APPRECIATION
This is to proudly recognize
SMT/SRI MOHD. ABDUL HAQ
HM / Teacher / Staff at ZPHS GOPANPALLY, DEVARKADARA, MAHABUBNAGAR DISTRICT
For demonstrating outstanding regularity by maintaining over 90% attendance and exhibiting a high level of commitment to duty. With remarkable regularity and perseverance, you have been present on nearly every working day, setting a commendable example for students and fellow educators alike. Your commitment significantly contributes to fostering a culture of discipline, continuity, and excellence within the school community.
Dr. E. Naveen Nicolas, IAS.
Director of school Education & State Project Director. Samagra Shiksha Telangana
Piace : Hyderabad
Date : 06/03/2026 to 12/06/2026

# పొన్నం వర్సెస్ మహేష్

**జయభేరి, హైదరాబాద్ :**

బండి భగీరథ్ కేసులో నిందితుడు, బాధితురాలు ఒకే కులానికి చెందిన వారు కాబట్టి పెద్దమనుషుల ద్వారా పెళ్లి చేసి సమస్య పరిష్కరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దానిపై టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు వ్యక్తిగతం అని, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేసారు.

# బంగారం, వెండి దిగుమతులపై సుంకం రెట్టింపు

**జయభేరి, న్యూఢిల్లీ, మే 13 :**




ఏడాదిపాటు బంగారం కొనడం నిలిపి వేయాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల సూచించారు. అంతలోనే బంగారం, వెండితో పాటు ప్లాటినం దిగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వెండి, బంగారం, ప్లాటినంపై దిగుమతి సుంకాన్ని భారీగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 5 శాతంగా ఉన్న కస్టమ్స్ డ్యూటీని ఏకంగా రెట్టింపు చేస్తూ 10 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త నిబంధన బుధవారం నుంచే అమల్లోకి రానుంది. ప్రభుత్వ ఈ నిర్ణయంతో దేశీయ మార్కెట్ లో బంగారం, వెండి ధరలు సామాన్యులకు అందనంత భారంగా మారనుంది. ప్రభుత్వం ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని 10 శాతానికి పెంచగా.. దీనిపై 5 శాతం వ్యవసాయ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి సెస్ (AIDC) వర్తిస్తుంది. దీనితో మొత్తం పన్ను 15 శాతానికి పెరిగింది. ప్లాటినం మరియు జ్యువెలరీ ఫైండింగ్స్ (పిన్స్, హుక్స్) పై కూడా 10 శాతం ట్యాక్స్ విధించింది. గడిచిన 202526 ఆర్థిక సంవత్సరంలో భారత్ లో బంగారం దిగుమతులు రికార్డు స్థాయిలో 71.98 బిలియన్ డాలర్లకు చేరాయి. ప్రపంచవ్యాప్తంగా చైనా తర్వాత భారత్ రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉంది. ఈ క్రమంలో బంగారం కొనుగోలును తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల దేశప్రజలను కోరారు. పెరిగిన దిగుమతులను అరికట్టడానికి, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడానికి కేంద్రం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. బంగారం, వెండి ఇతర విలువైన లోహాల దిగుమతి సుంకాన్ని పెంచడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం.. దేశంలోకి వాటి దిగుమతిని నియంత్రించడం, తద్వారా వాణిజ్య లోటును తగ్గించడం, విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడం ద్వారా భారత రూపాయిని బలోపేతం చేయాలని కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇరాన్ అమెరికా మధ్య యుద్ధం వల్ల ఏర్పాడిన ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటానికి ఈ కఠిన చర్య తీసుకున్నారు.

**మార్కెట్, పెట్టుబడిదారులపై ప్రభావం**

దిగుమతి సుంకం పెరగడం వల్ల బంగారం, వెండి ధరలు ఒక్కో 10 గ్రాములకు రూ. 2000 వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రధాని మోదీ విజ్ఞప్తి, ఆపై దిగుమంతి సుంకం పెంపు ప్రకటన వచ్చిన తరువాత, టైటాన్, కళ్యాణ్ జ్యువెలర్స్, సెన్కో గోల్డ్, స్కై గోల్డ్ వంటి కంపెనీల షేర్లపై ప్రభావం కనిపించవచ్చు.

**పెరగనున్న స్మగ్లింగ్ ప్రమాదం**

దిగుమతి సుంకాన్ని 6 శాతం నుండి 15 శాతానికి పెంచడం స్మగ్లర్లకు ఇది ఒక పెద్ద ప్రోత్సాహకంగా మారుతుంది. ఎందుకంటే సుంకం తక్కువగా ఉన్నప్పుడు మార్జిన్ తక్కువగా వస్తుంది. ఇప్పుడు 15 శాతం సుంకం, 3 శాతం GST కలిపి మొత్తం పన్నులో 18 శాతం వ్యత్యాసం ఉంటుంది. దుబాయ్ వంటి అంతర్జాతీయ మార్కెట్లు, భారత మార్కెట్ల మధ్య కిలో బంగారంపై ఇప్పుడు 11 లక్షల కంటే ఎక్కువ వ్యత్యాసం రానుంది. దాంతో ఇది స్మగ్లింగ్, అక్రమ నెట్‌వర్క్ పనులు చేసే వారు ఎక్కువ యాక్టివ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఎయిర్ పోర్టులలో అధికారులు మరింత అప్రమత్తంగా తనిఖీలు చేపట్టనున్నారు.

# మహిళ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి

- మంత్రి సీతక్క

**జయభేరి, హైదరాబాద్ :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఈ నెల 25 నుంచి 31 వరకు నిర్వహించనున్న "మహిళా వారోత్సవాలు" రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు.

మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జీవనోపాధి కార్యక్రమాలు, ఆర్థిక స్వావలంబన చర్యలు ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా వారోత్సవాల కార్యక్రమాలు ఉండాలని మంత్రి సూచించారు. ప్రతిరోజూ భిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలను చాటి చెప్పే విధంగా షెడ్యూల్ రూపొందించాలన్నారు. కనీసం 4 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళా సంఘ సభ్యుల విజయగాథలను ప్రజల ముందుకు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా సాధించిన ఆర్థిక పురోగతి, ఉపాధి అవకాశాలు, మహిళల నాయకత్వ వికాసం, సామాజిక మార్పు వంటి అంశాలను ప్రతిబింబించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీఎం చేతుల మీదుగా మహిళా సాధికారత, మహిళా విజయాల ఆవిష్కరణ ఉంటుందన్నారు. "ఇందిరా మహిళాశక్తి" కార్యక్రమం కింద మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని మంత్రి సమీక్షించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, వ్యవసాయ, అనుబంధ, వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి, వ్యాపార అవకాశాల కల్పనకు సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ దానకిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా తదితర అధికారులు పాల్గొన్నారు.

# గ్లోబల్ గాలాలో మెరిసిన గ్లోబల్ బ్యూటీ!



ప్రియాంక ధరించిన ఈ శిల్పకళాత్మకమైన గౌను వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. ఇది ఏదో సాధారణ వస్త్రంతో తయారు చేసినది కాదు. బజార్ ఇండియా కథనం ప్రకారం, ఏకంగా 20 ఏళ్ల నాటి పాత చికంకారి చీరను ఉపయోగించి అమిత్ అగర్వాల్ ఈ అద్భుతమైన గౌనును డిజైన్ చేశారు. సెమీచీర డ్రేప్ లాగా కనిపించే ఈ గౌనులో, కుడి భుజం నుండి వస్త్రం కిందికి జారుతూ వెనుక వైపు ట్రైన్ లాగా కనిపిస్తుంది. స్కర్ట్ భాగానికి థైహై స్లిట్ ఇవ్వడంతో ఆధునికత, సంప్రదాయం కలగలిసినట్లుగా ఉంది.★ అమీ పటేల్ స్టైలింగ్ చేయగా, ప్రియాంక ఖరీదైన బల్గేరీ నెక్‌లెస్, స్టడ్స్‌తో తన రూపాన్ని మరింత మెరిపించారు. మేకప్ ఆర్టిస్ట్ మాథ్యూ రేమండ్ బ్రౌన్ టోన్స్ మరియు పింక్ షేడ్స్‌తో కియారాకు సహజమైన లుక్ ఇచ్చారు. హెయిర్ స్టైలిస్ట్ ఇరినెల్ డి లియోన్ జుట్టును స్ట్రెయిటెన్ చేసి బ్లోడ్రై ఫినిషింగ్‌తో పూర్తి చేశారు. వివిధ సంస్కృతులను కథల ద్వారా కలిపే ప్రయత్నం చేసినందుకు, ప్రపంచ స్థాయిలో సినిమా రంగానికి అందించిన సహకారానికి గుర్తుగా ప్రియాంక చోప్రాకు ఈ 'గ్లోబల్ వాన్‌గార్డ్ హానర్' దక్కింది. ప్రస్తుతం ఆమె పలు అంతర్జాతీయ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అయితే భారతీయ ప్రేక్షకులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న చిత్రం మాత్రం ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రాబోతున్న 'వారణాసి'. ఈ చిత్రం ఏప్రిల్ 7, 2027న థియేటర్లలోకి రానుంది.



# ఎన్టీఆర్ పేరుతో విరాళాల సేకరణ..

## అభిమానులకు కార్యాలయం కీలక హెచ్చరిక


యంగ్ టైగర్ ఎన్టీఆర్ పేరుతో కొన్ని అభిమాన సంఘాలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల నుంచి విరాళాలు సేకరిస్తున్న ఘటనలపై ఆయన కార్యాలయం తాజాగా కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ తరహా కార్యకలాపాలు తమ దృష్టికి వచ్చినట్లు వెల్లడించిన ఎన్టీఆర్ టీమ్, వాటితో నటుడికి గానీ, ఆయన అధికారిక కార్యాలయానికి గానీ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియా, ఫ్యాన్ గ్రూపులు, వాట్సాప్ కమ్యూనిటీల ద్వారా ఎన్టీఆర్ పేరును ఉపయోగిస్తూ కొందరు వ్యక్తులు సేవా కార్యక్రమాల పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని సమాచారం అందుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన విడుదలైనట్లు తెలుస్తోంది. అభిమానుల అభిమానం, ప్రజల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని కొందరు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని కార్యాలయం హెచ్చరించింది. ఎన్టీఆర్ అనుమతి లేకుండా ఆయన పేరు, ఫోటోలు లేదా ఫ్యాన్ బేస్‌ను ఉపయోగించి చేపడుతున్న వ్యక్తిగత కార్యక్రమాలకు ఎవరూ విరాళాలు ఇవ్వవద్దని ప్రజలను, అభిమానులను విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఎన్టీఆర్ తరఫున ఎలాంటి సేవా కార్యక్రమాలు, చారిటీ ఈవెంట్లు లేదా సహాయ కార్యక్రమాలు నిర్వహించినా అవి పూర్తిగా అధికారిక సోషల్ మీడియా ఖాతాలు లేదా ఆయన కార్యాలయం ద్వారానే ప్రకటించబడతాయని స్పష్టం చేశారు. నకిలీ విరాళాల సేకరణ పేరుతో మోసాలు జరిగే అవకాశం ఉన్నందున అభిమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా అనుమానాస్పదంగా కనిపించే విరాళాల సేకరణ కార్యక్రమాలు గమనించినట్లయితే వెంటనే అధికారులకు లేదా ఎన్టీఆర్ అధికారిక బృందానికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ ప్రకటన సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు కూడా ఇటువంటి మోసాలపై జాగ్రత్తగా ఉండాలని ఒకరికి ఒకరు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ వరుస భారీ సినిమాలతో బిజీగా ఉన్న నేపథ్యంలో ఆయన పేరును ఉపయోగించి కొందరు దుర్వినియోగానికి పాల్పడటంపై అభిమానుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# వివేక్ ఆత్రేయ కథకు గ్రీన్‌సిగ్నల్?



'ఇరుముడి' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న అగ్ర నటుడు రవితేజ.. పనిలోపనిగా తన తర్వాత సినిమా కోసం కథల్ని వింటున్నారు. ఇందులో భాగంగా దర్శకుడు వివేక్ ఆత్రేయ చెప్పిన కథ విని, ఓకే చేశారనే వార్త ఫిల్మ్ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నది. నిజానికి బాలకృష్ణతో వివేక్ ఆత్రేయ సినిమా ఉంటుందని అంతా అనుకున్నారు. కానీ మధ్యలో అనుకోకుండా కొరటాల శివ ఎంట్రీ ఇవ్వడం, ఆయన కథను బాలయ్య ఓకే చేయడంతో వివేక్ సినిమా ప్రశ్నార్థకంగా మారింది. దాంతో ఆలస్యం చేయకుండా తన దగ్గరున్న మరో కథను రవితేజకు చెప్పి, వివేక్ ఆత్రేయ ఓకే చేయించుకున్నారట. వివేక్ ఆత్రేయ తదుపరి సినిమా రవితేజతోనే.. ఇందులో మరో మాటకు తావులేదు.. అంటూ ఫిల్మ్‌వర్గాలు బలంగా చెబుతున్నాయి. అధికారిక ప్రకటన వస్తేగానీ ఈ సినిమాను ఎవరు నిర్మించేది తెలియదు.

# 'పెద్ది' ప్రమోషన్స్ గ్రాండ్ లెవల్‌లో.. ముంబైలో ట్రైలర్ లాంచ్...



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలను అమాంతం పెంచగా.. ఇప్పుడు మేకర్స్ ప్రమోషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తున్నారు. 'పెద్ది' కోసం భారీ స్థాయిలో జాతీయ ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను ప్లాన్ చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న ముంబైలో నిర్వహించే గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ లాంచ్‌ను కేవలం సినిమా ఈవెంట్‌గా కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రచార కార్యక్రమంగా మలచాలని చిత్రబృందం భావిస్తోంది. జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక ట్రైలర్ లాంచ్‌తో ప్రమోషన్స్ ఆగిపోవడం లేదు. సినిమా కథలోని భారతీయ మూలాలను సెలబ్రేట్ చేసేలా మేకర్స్ మే 23న భోపాల్‌లో ప్రత్యేక సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. 'హార్ట్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన భోపాల్‌లో ఈ వేడుకను అత్యంత వైభవంగా ప్లాన్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ప్రధాన ఆకర్షణగా ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ నిలవనున్నారు. 'పెద్ది' చిత్రానికి సంగీతం అందిస్తున్న రెహమాన్ స్వయంగా వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. 'సౌండ్ ఆఫ్ పెద్ది' పేరుతో ప్రత్యేక మ్యూజికల్ ప్రెజెంటేషన్‌ను కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. రెహమాన్‌తో పాటు పలువురు ప్రముఖ గాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి', 'రైరై రారా' పాటలు సోషల్ మీడియాలో భారీ స్పందన తెచ్చుకున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ మాస్ లుక్, ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు పాన్ ఇండియా స్థాయిలో రెస్పాన్స్ రావడంతో సినిమాపై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రానికి బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తుండగా, వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'పెద్ది' ఇప్పటికే రికార్డుల వేట మొదలుపెట్టినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ప్రీమియర్ షోల ప్రీసేల్స్‌కు భారీ స్పందన లభిస్తోందని సమాచారం. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని జూన్ 4, 2026న విడుదల చేయనుండగా.. జూన్ 3 నుంచే ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి.

# అదృష్టం అంటే ఈ అమ్మడిదే..

మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ కూడా ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అయ్యింది. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన రాని గుర్తింపు ఒకే ఒక్క సినిమాతో క్రేజ్ తెచ్చుకుంది. ఒకే సినిమాతోనే కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఆమె ఎవరో కాదు మలయాళ ముద్దుగుమ్మ హనీ రోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ అమ్మడు అక్కడ కొన్ని సినిమాల్లో నటించింది. తెలుగులో నటసింహం నందమూరి బాలకృష్ణ సరసన వీరసింహారెడ్డి సినిమాలో నటించింది. చూడటాన్ని ముద్దుగా బొద్దుగా ఉండే ఈ చిన్నది ఒకప్పుడు నటించిన సినిమాలు పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. బాలయ్య సినిమా తర్వాత ఈ చిన్నది తెలుగులో మరో సినిమాలో కనిపించలేదు. ఇక సోషల్ మీడియాలో హనీ రోజ్ ఎంత యాక్టివ్ గా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. Honeఅభిమానులు ఏ మాత్రం డిస్సప్పాయింట్ అవ్వకుండా తన గ్లామరస్ ఫొటోలతో కవ్విస్తుంది ఈ చిన్నది. సినిమాల కంటే షాపింగ్ మాల్స్ ఓపినింగ్స్ తోనే ఎక్కువగా గడిపేస్తుంది హనీరోజ్. ప్రస్తుతం రాచెల్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ అమ్మడిని ఇండస్ట్రీ పెద్దగా పట్టించుకోవడం లేదనే చెప్పాలి. అయితే ఇప్పుడు మరోసారి ఈ చిన్నది బాలకృష్ణ సినిమాలో నటిస్తుందని తెలుస్తుంది. హనీ రోజు కు బాలయ్య మరో ఛాన్స్ ఇచ్చారని తెలుస్తుంది. బాలకృష్ణ వీరసింహారెడ్డి సినిమా తర్వాత మరోసారి యాక్షన్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో కీలక పాత్రలో హనీ రోజ్ నటిస్తుందని తెలుస్తుంది. ఈ సినిమాతో మరోసారి హనీ రోజ్ కు బాలకృష్ణ ఛాన్స్ ఇచ్చారని తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.



Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com**, **www.jayabheridaily.com**